


# మనసు మాట్లాడింది

శైలజామిత్ర

ఆకాశం నీలిమేఘాలతో కూడి మనోహరంగా వుంది.., పక్షులన్నీ ఆ నీలిరంగంతా పులుముకోవాలనే తాపత్రయంతో వున్నట్లు, ఆకాశమంతా తమదే అనిపించేలా... ఎంతో ఆనందంగా స్వైరవిహారం చేస్తున్నాయి.

మానవుడెంత పిచ్చివాడు? ఇంతటి అందమయిన ఆకాశాన్ని వదిలి దుమ్ము, ధూళిని ఎంతో ఆనందంగా ఆస్వాదిస్తున్నాడు. భగవంతుడు ఒక విధంగా మేలే చేశాడు. మనలాగే మానవులకు రెక్కలుంటే కనీసం ఆకాశం కూడా మాకు మిగలనిచ్చేవారు కారేమో... అనుకుంటూ గుంపులు గుంపులుగా ఎత్తైన ఆకాశం భవంతులను దాటుకుంటూ వెడుతూంటే ప్రపంచం అంతా ఒక మయసభలా అనిపిస్తోంది.

అవును అంతా మాయే. ఏదయినా విపత్తు వస్తే ఏముంది, సర్వం సమూలమే. అవేవీ గ్రహించకుండా వారే మేధావులమనుకుంటూ తామున్నదే స్వర్గంగా భావిస్తూ అనుకుంటూ నవ్వుకుంటున్నాయి.

అందులో ఒక రంగుల పిట్ట వాటన్నిటినీ చూస్తూ నవ్వకండి సృష్టికి విపత్తు వస్తే మనం కూడా మిగలము అది కూడా తెలుసుకోండి అని హెచ్చరిస్తూ వెళ్లిపోయింది. అయినా ఆ రంగులను గురించి మనకు తెలియని దేముందిలే అనుకుంటూ వాటి దారిన అవి వెళ్లిపోయాయి.

ఇవన్నీ గమనిస్తున్న మరో పక్షి, కింద మానవులకే కాదు, ఈ మానసికభేదాలు, పైన మనలో కూడా ఏర్పడుతున్నాయి అనుకుంటూ వీళ్లక సర్ది చెప్పలేకపోయింది. ఎందుకంటే ఎన్నో రంగులున్న ఆ పక్షి చెప్పిన మాటలే విననపుడు ఏక రంగు పక్షిని నా మాట మాత్రం ఎవరు వింటారు అనుకుంటూ, అదీ ఆకాశంలోకి తన జాతి పక్షులతో వెళ్లిపోయింది.

ఆకాశంలోకి ఏవేవో మెట్లు కనబడు తున్నాయి. నా కోసమేనేమో అని ఎక్కబోతున్నాను. అంతలో ఆగు... అని వినిపించిన దిక్కుగా వెనుదిరిగి పోతున్న ఆకారం స్పష్టంగా కనపడకుండా వెళ్లిపోతోంది. అయినా నేను ఆగలేదు. మెట్లు సగభాగం వరకూ ఎక్కాను. అంతలో నీకంత తొందరేంటి? వెళ్లు నీకింకా సమయముంది అంటూ కిందికి తోశారు. అంతే మంచం మీదనుండి కింద పడ్డాను. ఉలిక్కిపడి నిద్ర లేచాను.

ఒక క్షణం ఆశ్చర్యపోయాను ఇదంతా కలా? అనుకుంటూ సమయం 5 గంటలు దాటేసరికి అపుడే తెల్లవారిపోయిందా అనుకుని నిద్రకు స్వస్తి చెప్పి, నా దైనందినకార్యక్రమాలు

నిర్వహిస్తున్నా, ఒక వైపు ఆ 'కలే' గుర్తువస్తోంది. ఆకాశంలో పక్షులతో పాటు నేను వెళ్లటం ఏమిటి? ఆ మెట్లు ఎక్కడం ఏంటి? అనే ప్రశ్నలు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. అనుకుంటూ యథాలాపంగా, అలవాటు ప్రకారంగా పూజ చేసుకుంటూంటే, పక్క ఇంట్లోంచి ఎవరిదో అరుపు వినబడింది. ఉలిక్కిపడ్డాను. ఒక్క ఉదుటున బయటకు చేరాను. తీరా చూస్తే కుక్కర్ పేలింది. ఆ సమయంలో అక్కడున్న జానకికి బాగా దెబ్బలు తగిలాయి. ఇల్లంతా చిందరవందర అయింది.

ఆ చప్పుడు విన్నవాళ్లందరూ ఇంట్లోంచి బయటకు రావడం, తగినంత సలహాలు ఇచ్చేవారు కొందరైతే, ఆమెకు తగిలిన దెబ్బలకు వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లమని కొందరు, ఇంతకు ముందు వాళ్ల ఇండ్లల్లో ఇదివరకు జరిగిన సంఘటనలు గుర్తు చేసుకుంటూ కొందరు, వారి వారి అనుభవంలోకి వచ్చిన ప్రమాదాలను ఇతరుల కు తెలియజేస్తూ కొందరు. ఇలా ఎవరికి తోచిన రీతిలో వారు చెప్పుకుంటూ దాదాపు కొన్ని గంటలు గడిపేశారు.

ఇదంతా చూస్తున్నాను తప్ప, నేను వాళ్లలో చేరలేదు. ఎందుకంటే ఇంట్లో పిల్లలు స్కూళ్లు, వంట, హడావిడి తప్పదు. ఆ పనిని కాదనుకోలేను. అందుకే ఒక వైపు వారి సంభాషణ వింటున్నా, మరో వైపు ఇంట్లో పనిని చేస్తూ, అయ్యో పాపం, ఇలా జరిగిందేమిటి? గాయాలు బాగా తగినట్లున్నాయి. ఏంటో, ఏ నిమిషం ఎవరికి ఏం జరుగుతుందో తెలియటం లేదు. జీవితం అంతా క్షణికంలా అయిపోయింది. అయినా పోయిన వారమే కొత్తగా కొని నాకు చూపించారు కూడా. అంత కొత్తది అలా ఎందుకయింది? రాత్రేమో, నాకు ఆ పిచ్చి కల. ఇప్పుడేమో ఇలా. ఈ రోజు అంతా కొత్తగా ఉంది. ఇక ముందు ఎలా వుంటుందో? అనుకుంటూ మళ్లీ నేను పది గంటలకు కాలేజిలో సెమినార్‌కు అటెండ్ కావాలి అనుకుంటూ, పనులన్నీ ముగించుకు నేందుకు సిద్ధమయ్యాను.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

ఎక్కడికెళ్లినా నాకు బసులో వెళ్లటం అలవాటు లేకున్నా, ఆ రోజు ఎందుకో బస్సులోనే బయలుదేరాను. ఆఖరి సీటులో ఎవరో కాలేజీ స్టూడెంట్ ఓ అమ్మాయిని ఏడిపించడం, అందుకు ఆ అమ్మాయి తీవ్రంగా స్పందించడం, అక్కడ ముందు కూర్చున్నవాళ్లు, వెనుక కూర్చున్నవాళ్లు, నేడు అమ్మాయిలపై జరుగుతున్న అమానుష చర్యలపై చర్చించడం, ఇలాంటివి ప్రభుత్వం రూపు మాపాలి అంటూ మరో వ్యక్తి ప్రభుత్వాన్ని దూషించడం, మరొకరు పెంచిన తల్లిదండ్రులకు ఉండాలి ఆ మాత్రం బుద్ధి అంటూ హెచ్చరించడం, పిల్లల్ని కనగానే సరిపోదు, వాళ్లు నిత్యం ఎలా ఉంటున్నారో కూడా తెలుసుకోవాలి అంటూ ఒక పెద్దమనిషి ఆవేశపడటం లాంటివి జరుగుతున్నాయి. నాకు మాత్రం, ఆ అమ్మాయి వేసుకున్న బిగుతుగా జీన్స్, పైన చేతులు పైకెత్తగానే కడుపు భాగం కనపడేలా టీ షర్టు లాంటిది వేసుకుని సిటీ బస్సులో రావడం ఎందుకు అనిపించింది. కేవలం వ్యాపారదృక్పథంతో ముడిపడ్డ నేటి సినిమాలా మనమూ అందరికీ కనబడితే వచ్చే సాధకబాధకాలు తల్లిదండ్రులు తెలిసీ తెలియని తమ పిల్లలకు మొదటగా తెలియ జెప్పాలి అనిపించింది. సరే...!! ఈ విషయాన్ని తెలిపితే అందరి కన్నా విరుద్ధంగా చెప్పిన నా మాటలు ఎవరు వింటారు? వాళ్లేమిటి? ఇన్ని మాటలు పడ్డ ఆ అమ్మాయే వినదు అనిపించింది. ఒక వేళ విన్నా, వాళ్లతో తీరిగ్గా చర్చించే సమయం లేకపోవడం, నాకు ప్రత్యేకంగా నాకు అప్పటికే ఆలస్యమవడంతో, ఇకపై ఆ చర్చలో పాల్గొనకుండా బయలుదేరాను.

సరిగ్గా ఆ కాలేజీ రోడ్డు దాటుతుండగా, అక్కడో ట్రాఫిక్ జామ్. ఎందుకా అని తొంగి చూస్తే, ఎవరో ఇద్దరు వ్యక్తులు ఒకరేమో కారున్న వ్యక్తి అయితే, మరొక వ్యక్తి స్కూటర్ ఉన్న వ్యక్తి. ఎవరిని ఎవరు ఢీకొన్నారో తెలియదు, మొత్తానికి కారు ఫ్రంట్ అద్దం పగలడం, నువ్వే రాంగ్ రూట్‌లో వచ్చావని ఒకరు, లేదు నువ్వే రాంగ్‌గా వచ్చావని మరొకరు, వారి వారి సుదీర్ఘ ఉపోద్ఘాతాలతో వెనుకంతా ట్రాఫిక్ జామ్. వీళ్లని ఎందుకు టైమ్ వృథా చేసుకుంటారు ఎవరిని ఎవరు 'ఢీ' కొన్నారో ఇప్పుడు పబ్లిక్ ప్లేస్‌లో వాదం అవసరమా? అని అడిగేవారు లేరు. నడి రోడ్డు మీద ఒకరి నొకరు దూషించుకుంటూ ఎంతోమందిని, వారిలో రోగులుండచ్చు, ప్రమాదపరిస్థితుల్లో వుండొచ్చు... ఎవరు ఎలా ఉంటారో తెలుసుకునే ఆలోచన కూడా లేనివారు ట్రాఫిక్ రూల్స్ గురించి సుదీర్ఘోపన్యాసం ఇచ్చుకోవడం అనేది ఎంతా వృథా! వారిని విడదీసి సరిచేసేవారే లేరు, అంతా వింత చూడటం తప్ప.. అయినా ఇంటి నుండి కాస్త ముందుగా బయలు దేరుదామనే ఆలోచనే వుండదు చాలా మందికి. ఆ తొందరలోనే ఇన్ని ఇబ్బందులు. టైమ్‌కు ఆఫీసుకు వెళ్లానే ఆలోచనే తప్ప ఆ పక్క నుండి ఎవరు వస్తున్నారో, ఈ పక్క నుండి ఎవరు వస్తున్నారో తెలియని పరిస్థితి. ఎప్పటికి వీరి తప్పు వీరు తెలుసుకుంటారో అనుకుంటూ మెల్లగా వున్న దారిలోనే దాటుకుని తప్పుకుని, ముందుకు కదిలిపోయాను, ఏం చేద్దాం? అనుకుంటూ.

కాలేజీలో సెమినార్‌కు సరిగ్గా సమయానికే చేరుకున్నాను. అక్కడా రాజకీయాలే. అంతా చదువుకొని, పిల్లల్ని విద్యావంతుల్లా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేస్తున్న ఉపాధ్యాయవృత్తిలో ఉన్నా ఎన్నో రాజకీయాలు అసూయ, స్వార్థం, కలగలిపిన వాతావరణం రాజ్యమేలుతూంది. రాబోయే ప్రమోషన్ కోసం ఈ తపన. ఒకరి ఉన్నతిని కోరుకోలేని వారికి ఎంత విద్య వుంటే ఏం ప్రయోజనం? అనిపించింది. సరస్వతీనిలయమైన ఆ వాతావరణాన్ని కలుషితం చేస్తూ, వీరంతా సంపాదించేది ఏముంటుందని ఆలోచించేవారు లేరు. అయినా ప్రతి చోట ఏదో బాధను, ఇబ్బందినీ కలిగించే పరిస్థితుల్ని పెంచి పోషించేవారే తప్ప, అందులోంచి బయట పడదామని కానీ, ఎవరినైనా బయట పడేద్దామని కానీ, ఎవ్వరికీ ఎందుకు అనిపించదు, అనుకుంటూ అక్కడ్నించి బయట పడ్డాను.

దారిలో ఏదో యాక్సిడెంట్. ఎవరో పసిపిల్లవాడు రోడ్డు క్రాస్ చేస్తూంటే బస్సు 'ఢీ' కొని చనిపోయాడట. పాపం, ఆ తల్లి దండ్రులకు ఎంతటి క్షోభ? ఏంటో, నేను కాస్సేపు కూడా అక్కడ నిలబడలేకపోయాను. ఆ ఏడుపులు చూడలేక, వెంటనే ఆటో ఎక్కబోయాను. అంతలో పోలీసులు రావడం అక్కడ వారందరికీ ఆరా తీయడం లాంటివి మొదలయ్యాయి. బస్సులు, లారీలు, ఇతరవాహనాలు ఏవైనా వాటి పనిపై అవి తిరుగుతుంటాయి. అంటే వాళ్ల ఆలోచలన్నీ వారి వారి పనులపై నిమగ్నమై ఉంటాయి. ఇలాంటి వాతావరణంలో దారిలో ఉన్నట్టుండి అడ్డం వచ్చిన ఎవరికైనా అలాంటివి ఎదురుకాక తప్పదు. అలాగని ప్రమాదాలు జరగవని కాదు. కానీ, ఇలాంటి తప్పులతో దాదాపు తెలియక జరిగేవే. ఊహించకుండా జరిగేవే. అందుకే పసిపిల్లల్ని తల్లిదండ్రులు దగ్గరుండి ఇంటికి తీసుకెళ్లడం ఎంతకైనా ఉత్తమం. ఏది ఏమయినా, ఏది ఎలా జరుగుతున్నా, మొత్తానికి నష్టం మాత్రం తప్పనిసరిగా ఎదుటివారు ఏదోవిధంగా నష్టపోతూనే ఉన్నారు. ఈ నష్టానికి తోడు ఆరాలతో సమయం వృథా అవుతుండగా, రోడ్డు దాటుతూంటే నాకూ ఎదురుగా ఒక హెవీ వెహికల్ నా మీదుగా రావడం.

నేను కాస్త తడబడి తలెత్తి చూస్తే ఆశ్చర్యం!! కృష్ణమూర్తి అని, నోటి నుంచి రాకుండానే కల్పనా, అంటూ అతను గుర్తుపట్టడం వెంటనే జరిగిపోయాయి. వెంటనే ఇద్దరూ ఒక వారగా వెళ్లారు.

"ఎలా వున్నావు కల్పనా?"

"ఇదిగో ఇలా ఉన్నాను. నువ్వెలా వున్నావు?" అడిగా యధాలాపంగా.

"నేను బాగానే వున్నాను. అనాలని వున్నా నేనెలా వున్నానో నువ్వే చెబితే బావుంటుందేమో అని ఎదురుచూస్తున్నా" అన్నాడు కొంటెగా చూస్తూ.

అదే నవ్వు అదే మాట-కృష్ణమూర్తిలో ఏ మాత్రం మార్పు రాలేదనిపించింది.

"ఏంటో ఆ మౌనానికి అర్ధం?" మళ్లీ అడిగాడు.

"నీకు తెలియని అర్థాలున్నాయా" అన్నాను నవ్వుతూ.

"నువ్వేమీ అనుకోకపోతే మనం ఎపుడూ వెళ్లే హోటల్లో కాఫీ తాగుదామా?" అడిగాడు. మూర్తి ఎపుడూ అంతే తాను కాఫీ తాగకపోయినా నాకు ఇప్పించి తాను నా ఎదురుగా కూర్చోవాలంటే అదో సరదా తనకి. నాకు పరిస్థితి అర్ధమయ్యింది. ఒక పక్క వెళ్లాలని వున్నా వెంటనే ఒప్పుకుంటే బావుంటుందా అనుకుంటూ 'వద్దులే" అన్నా..

నా అలవాట్లు బాగా తెలిసివున్న మూర్తి, "ఇంకా నీకు మొహమాట పడటం పోలేదు" అన్నాడు.

"పోతే నేను ఎలా అవుతాను? నేను నేనే" అన్నాను స్థిరంగా.

"అమ్మో, నీలో ఆత్మవిశ్వాసమూ పోలేదు" అన్నాడు మళ్లీ.

"అంటే పెళ్లయి పిల్లలుంటే ఆత్మవిశ్వాసం పోతుందనా నీ ఉద్దేశ్యం? అలాగని నీలో వున్న తత్వమూ పోలేదు. అందుకు నేనేమయినా అన్నానా?" అన్నాను.

"అది ఇప్పుడు నా కల్పన అనిపించుకున్నావు.. నువ్విలా మాట్లాడితేనే నాకు ధైర్యం వస్తుంది. నీలో ఆ గుణమే నాకు నచ్చింది.. కానీ.."

'కానీ చెప్పు..." రెట్టించాను

"అది చెబుదామనే హోటల్‌కు వెడదామన్నాను. తమరు పెద్దవారు. మీరు అంగీకరిస్తే కాస్సేపు కూర్చుని మాట్లాడుకుందాం" అన్నాడు చేతులు జోడిస్తూ.

పరిస్థితి మరీ తన చేతిలో లేకపోతే మూర్తి ఇలానే చేస్తాడు. చేతులు జోడించడం, పెద్దవారు అనడం అతనికి అలవాటు. కాకుండా ఆ విషయంలోనూ తాను మారలేదని పించింది. ఇక ఆ పరిస్థితిలో సరే అనక తప్పలేదు.

నాకూ, మూర్తికీ దాదాపుగా పరిచయం కేవలం ఒక సంవత్సరమే అయినా, ఎందుకో నాకు అత్యంత ఆప్తుడయిపోయాడు. తన మాట, మాటలో యధార్థం, నన్ను ఎంతో ఆకట్టుకున్న అంశాలు. జీవితం పట్ల ఒక నిర్దిష్టమైన కట్టుబాట్లు, ఒక విధంగా క్రమశిక్షణ వుండాలనుకునే నేను, ప్రేమ అంటేనే ఏహ్యాభావం పెంచుకున్న నేను అతన్ని చూడగానే, అనుకోని అనుభూతి లాంటిది కలిగింది. మాట్లాడక తన భావాలు ప్రవర్తన మూలంగా ఒక విధంగా ప్రేమే పుట్టిందేమా అనే సందేహం కలగకపోలేదు. తనకూ నా మాటలూ, నా కోపం, అన్నీ నచ్చాయేమో, తను కూడా నువ్వంటే నాకు ఇష్టం అని చెప్పాడు. నేనే ఆలస్యం కాకుండా నాక్కూడా ఇష్టమే అని చెప్పాను. అలా అన్నానని ఎలా పడితే అలా ప్రవర్తించడం, అసహాకరమైన జోక్స్ వెయ్యడం లాంటి గుణాలు ఏ కోశానా లేక పోవడం, నన్ను మరింత అతనికి మానసికంగా దగ్గర చేసింది.

"ప్రేమలో స్వార్థం వుంటుందంటారు కానీ, నేను మూర్తిలో నిస్వార్థత, త్యాగం, ఏ విధంగానూ ఏమీ ఆశించని ఆత్మీయత చూశాను. అలాగని నేను చేసిన తప్పులు, నేను మాట్లాడే ప్రతి మాట నిజమే అంటూ ఒప్పుకోడు. తప్పును తప్పుగానే తెలుపుతాడు మాటలో పొరపాట్లు సరిదిద్దుతాడు. అలా వుండకూడదని హెచ్చరిస్తాడు. వ్యక్తిత్వానికి ఒక రూపం అంటూ ఉంటే ఎలా ఉంటుందోనని నన్ను ఎవరైనా అడిగితే వెంటనే తడుముకోకుండా నా కృష్ణమూర్తి అని చెప్పగలను."

ప్రేమలో స్వార్థం వుంటుందంటారు కానీ, నేను మూర్తిలో నిస్వార్థత, త్యాగం, ఏ విధంగానూ ఏమీ ఆశించని ఆత్మీయత చూశాను. అలాగని నేను చేసిన తప్పులు, నేను మాట్లాడే ప్రతి మాట నిజమే అంటూ ఒప్పుకోడు. తప్పును తప్పుగానే తెలుపుతాడు మాటలో పొరపాట్లు సరిదిద్దుతాడు. అలా వుండకూడదని హెచ్చరిస్తాడు. వ్యక్తిత్వానికి ఒక రూపం అంటూ ఉంటే ఎలా ఉంటుందోనని నన్ను ఎవరైనా అడిగితే వెంటనే తడుముకోకుండా నా కృష్ణమూర్తి అని చెప్పగలను. ఎక్కడికెళ్లినా తన ఆత్మీయతనే పంచుతాడు తప్ప మరేదీ కోరుకోడు. నాకు ఇష్టంగా మారి ప్రేమికు డయ్యాడేమో కాని, ఒక విధంగా అతను ఒక గైడ్, ఫిలాసఫర్. నా వెల్ విషర్ అనడంలో నేను ఏ మాత్రం సందేహించను. నేను కలిసి మాట్లాడినా, ఎదురుగా మాట్లాడినా ఎపుడూ జీవితాలు, వాటిని అనుసరిస్తున్న సాహిత్యం తప్ప, మా మధ్య అంత కంటే ఎవరి గురించీ రాదు. ఒక వేళ వచ్చినా "ఇది అవసరమా' అనిపించేలా తాను మాట మార్చేస్తాడు. ఇలా ఒక్కటేమిటి ప్రతి విషయం లోనూ, తాను ప్రవర్తించే తీరు ఆకట్టుకునేలా వుంటుంది.

కొన్నాళ్ల తర్వాత, వృత్తిరీత్యా, ఒకరినొకరు దూరం కావడం, ఇద్దరి మధ్య పెళ్లి ప్రస్తావన రాకుండానే, ఇద్దరికీ మా పెద్దల కుదిర్చిన పెళ్లి కుదిరిపోవడం, జరిగిపోవడం, పిల్లలు, సంసారబాధలు అన్నింటి తర్వాత ఇలా కలవటం ఆశ్చర్యంగా ఉంది.

"ఏం ఆలోచిస్తున్నావు? ఏం తీసుకుంటావు లడ్డూ?" అన్నాడు నవ్వుతూ.

ఆ పిలుపు విని ఎన్నాళ్లైందో అనిపించి నవ్వుకుంటూ, ఇంకా లడ్డూ ఏంటి? ఇంత పెద్దదాన్ని అయ్యాక అనిపించింది. కానీ ఏదో ఆ పిలుపులో వున్న ఆత్మీయతను కాదనలేక నవ్వుతూ, "నువ్వింకా మరిచిపోలేదా ఆ పేరు?" అన్నా. ఆశ్చర్యంగా.

అందులో ఎన్నో అర్థాలు ధ్వనించినా, వెంటనే ఇక ఆ మాట పెంచలేక, "సరే... నాకు కావాల్సింది కాఫీయే కదా బుద్ధూ?" అన్నాను నేను, నవ్వు ఆపుకుంటూ.

తనకు తన పేరు గుర్తొచ్చిందేమో, తను నాలా వేరే మాట మాట్లాడకుండా, ఎన్నో అర్థాలు స్ఫురించేలా నా ముఖంలోకి చూశాడు.

మా ఇద్దరి మధ్య మౌనం కాస్సేపు రాజ్యమేలింది.

ముందుగా మూర్తి తేరుకుని "ఎలా వుంది జీవితం?' అన్నాడు.

"జీవితంలానే ఉంది" అన్నాను.

"గుడ్. జీవితం కాకుండా కలలాగో, కథలాగో లేకపోవడం నీ అదృష్టం" అన్నాడు

"కలలు, కథలు, రెండూ జీవిత ంలోంచే వస్తాయి కదా బుద్ధూ" అన్నాను. "రావచ్చు. జీవితంలోంచి కథలు, కలలు

రావాలే కానీ, వీటి లోంచి జీవితం రాకూడదు లడ్డూ" అంటూ మరో లాజిక్ వదిలాడు.

"మాటలు మాట్లాడాలంటే బుద్ధూనే మాట్లాడాలి" అన్నాను.

అందుకు "మాటలు వినాలంటే లడ్డూయే వినాలి" అన్నాడు.

అమ్మో.. అస్సలు మూర్తి మారలేదు అనుకుంటూ నా జీవితం గూర్చి, నా పిల్లలు, వారి చదువులు అన్నీ టూకీగా చెప్పేను.

తన జీవితం గురించి కూడా చాలా సింపుల్‌గా చెప్పాడు. మూర్తి చెప్పిన కాస్సేపు తన భార్య ఎంత అమాయకమైందో, ఎంత మంచితనం ఉందో చెప్పడం నాకు ఎంతో సంతోషం కలిగించింది. ఇంకా భార్యను గురించి ఇంత చక్కని అవగాహన వున్నవాళ్లు వున్నారంటూ సంతోషపడ్డాను. మరోసారి నా బుద్ధూ మంచితనాన్ని మెచ్చుకోకుండా వుండలేకపోయాను.

"ఇంటి పక్కన అనుకొని సంఘటన జరిగినా, రోడ్డుపై గొడవలు, ప్రమాదాలు జరిగినా, పనిచేస్తున్న చోట అన్యాయం జరిగినా, ప్రపంచంలో ఏ స్వార్థం తలెత్తినా, అసూయతో రగిలిపోతున్నా, అక్రమాలు రాజ్యమేలుతున్నా, ఆవేశం, అన్యాయం సోదరుల్లా కలిసిమెలసి వుంటున్నా, నిరాశానిస్పృహలు మనిషిని ఆక్రమిస్తున్నా, ఎండ వుండాల్సిన చోట వాన, వానపడాల్సిన వేళ ఎండ ఎంతగా కాస్తున్నా., వరదలతో, భూకంపాలతో జనాభా తగ్గిపోతున్నా, సృష్టి వినాశనాలు ఎన్ని జరుగుతున్నా, ఇంకా ఎక్కడో కొన్ని చోట్ల మనసులు పలకరించుకుంటున్నాయి."

మరుదుల్ని, మరదల్ని తోబుట్టువుల్లా మనం మన దృష్టిని మార్చుకుంటేనే మనం హాయిగా ప్రశాంతంగా వుండగలుగుతాం. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే మనం అనుకున్న రీతిలో జీవితం లేకపోతే చాలు మనం కష్టాల్లో వున్నాము అనుకుంటున్నాము. కానీ పూర్తిగా తప్పు" అంటూ జీవితం గురించి తాను చెబుతున్న తీరు, ఒక విధంగా నాకు ఎంతో తెలియజేసింది.

చివరిగా "నాకు తోచింది నీకు చెప్పాను. కోపమొచ్చిందా లడ్డూ?" అన్నాడు అదే నవ్వుతో, చేతులు రెండు జోడిస్తూ.

నాకు నవ్వాగలేదు. ఆ పలకరింపు, ఆ అనురాగంలో ఏ మాత్రం స్వార్థం కనపడదని. నేను కూడా చేతులు జోడించాను. ఆరాధనాభావంతో. ఇతను నా హితుడు, ఎవరికీ అందని సన్నిహితుడు అనిపించింది.

నా జీవితాన్ని బాధ పెడుతున్న సంఘటనలు తెలుసుకున్నా. ఇది జీవితం లడ్డూ. ఎన్నో బాధలు వస్తుంటాయి. ప్రతి మనిసి ఒకేలా వుండరు. మనమే వారితో కలిసిపోవాలి. అందరూ మనలానే అంటే మీ వాళ్లు నీలా, మా వాళ్లు నాలా వుంటే ఇక జీవితం ఎలా అవుతుంది. ఒక వంటలో ఉప్పు, కారం, పులుపు, అన్నీ సమానంగా ఉంటేనే చక్కని కూరలా వుంటుంది. అలా కాకుండా తీపి ఎక్కువయినా వెగటు పుడుతుంది. అంతే జీవితం. అన్నింటినీ తట్టుకొని మన పని మనం చేసుకుంటూ పోతూంటే, హాయిగా గడిచిపోతుంది. భర్తయినా, భార్య అయినా, పిల్లలయినా వాళ్లు పూర్తిగా మనవాళ్లే కావచ్చు. కానీ వారందరూ మనలానే ఉండాలనుకోవడం నీ మూర్ఖత్వం [illegible]. ఎంత సేపు వాళ్లు నిన్ను అనుసరించలేదని బాధ పడటంలో అర్థం లేదురా. ఒక్కోసారి మనం కూడా వారిలా మారడానికి ప్రయత్నించాలి. అపుడే వాళ్లు కూడా నీలా ఉండడానికి ఇష్టపడతారు. సరేనా, నాకు బాధలు లేవా? వున్నాయి. అన్నింటినీ నవ్వుతూ స్వీకరిస్తే అవే మన చుట్టాలవుతాయి" అన్నాడు

"ఒక్కొక్క ఆనందం వారిది ఒకరి ఆనందాన్ని కాదనడానికి, తప్పు అనడానికి మనమెవరం? నువ్వు తల్లివే కావచ్చు. వారి మెదడు వారికున్నప్పుడు వారి ఆలోచనలు వారికుంటాయి కదా! అనే తీరు ఎంతో సందేశాన్ని ఇచ్చినా, నాలో కనపబడుతున్న అసహనాన్ని గమనించి "ఒరేయ్ లడ్డూ నువ్వు ఇంకా మారలేదురా" అన్నాడు ఆ మాటలో ఎంతటి లాలన? ఎంతటి ఆత్మీయత... అనిపించింది.

"సరే., నీ ఆలోచనలోనే వస్తాను. ఒకవేళ మనకు పెళ్లయి ఉన్నా అంతే" అన్నాడు

"అదేలా?"

"అదే ఆ తొందరే నీకు.. వెంటనే రియాక్ట్ అయిపోతావు. విను. మనిద్దరికి పెళ్లయినా మనలో ఇలాంటి విభేదాలే వచ్చేవి. ఎలాగంటే ఇపుడు చూడు నీకూ, నాకూ ఆలోచనవిధానంలో ఎంతటి మార్పుందో. నేను నీ స్నేహితుడిలా వున్నాను కాబట్టి నా మాట నువ్వు వింటున్నావు. అదే విధంగా నీ భర్తలో కూడా ఒక స్నేహితుడిని చూడగలిగిన రోజు, నీలో ఏ బాధ కనబడదు. భర్తను స్నేహితుడిలా, అత్తను అమ్మలా, ఆడబదుచుని అక్కచెల్లెళ్లలా,

ఒకరి జీవితాన్ని ఒకరు తెలుసుకున్నాం సమాధానాలు రాబట్టుకున్నాం మళ్లీ జీవితంలో జీవించడానికి సిద్ధమయ్యాం. కలిసి భోజనం చేసాం. ఆత్మీయతల్ని కలిసి పంచుకున్నాం.

"సరేనా. నేను వెళ్లొస్తాను మళ్లీ కలుద్దాం అవసరం అనుకుంటే ఫోను చెయ్యి" అన్నాడు నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

"అలాగే నువ్వూ జాగ్రత్త నీ ఆరోగ్యం జాగ్రత్త అంటూ చేతిని అంత కంటే ఆత్మీయంగా అందించాను ఇద్దరం ఒకరి ఫోను నంబర్లు ఒకరు అందజేసుకున్నాం.

ఒకరి మనసును మరొకరు మోస్తూ, భారంగా ఒకరి నుండి మరొకరు దూరమయ్యాము.

మనుషులము దూరం అయ్యామే కానీ, మనసులు ఎప్పటికీ కలిసే ఉంటాయేమో అనిపించేలా భారంగా విడిపోయాం.

ఇంటి పక్కన అనుకొని సంఘటన జరిగినా, రోడ్డుపై గొడవలు, ప్రమాదాలు జరిగినా, పనిచేస్తున్న చోట అన్యాయం జరిగినా, ప్రపంచంలో ఏ స్వార్థం తలెత్తినా, అసూయతో రగిలిపోతున్నా, అక్రమాలు రాజ్యమేలుతున్నా, ఆవేశం, అన్యాయం సోదరుల్లా కలిసిమెలసి వుంటున్నా, నిరాశానిస్పృహలు మనిషిని ఆక్రమిస్తున్నా, ఎండ వుండాల్సిన చోట వాన, వానపడాల్సిన వేళ ఎండ ఎంతగా కాస్తున్నా., వరదలతో, భూకంపాలతో జనాభా తగ్గిపోతున్నా, సృష్టి వినాశనాలు ఎన్ని జరుగుతున్నా, ఇంకా ఎక్కడో కొన్ని చోట్ల మనసులు పలకరించుకుంటున్నాయి. వాస్తవానికి రూపకల్పన జరుగుతోంది. ఒకరి మంచిని కోరుతున్నాయి. ఆత్మీయతతోనే జీవిస్తున్నాయి. అనురాగాన్ని అందంగా అందించుకుంటున్నాయి. నీ కోసం నేను, నా కోసం నీవు అంటున్నాయి. సకలసృష్టిని పరిపాలించే ప్రేమ ప్రకృతిహస్తాలలో ఇమిడిపోయివుంది. అందుకే సృష్టిలో కాలచక్రం తిరుగుతోంది. ఇంకా జననమరణాలు జరుగుతున్నాయి. అనుకుంటున్న నాకు సుదూరంలో ప్రేమకు ప్రతిరూపంలా మూర్తి లీలగా, మనసులో మౌనంగా కనపబుతూనే ఉన్నాడు.

మరొక్కసారి నా జీవితాన్ని గూర్చి నేను గుర్తు తెచ్చుకుని, అవగాహన పెంచుకున్న నేను, ఒంటరిగా వస్తున్న సూర్యాస్తమయంతో కలిసి సూర్యోదయం వైపుగా అడుగులు వేశాను. ఇపుడు నాకేమీ కనపడటం లేదు, ఒక ఆత్మీయత, అనురాగం తప్ప! ■